VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704466

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
వారము	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

సంపుటి 24 పంచిక 84 | విజయవాడ 30-6-74 ఆదివారం | 4 పేజీలు 18 పైసలు

భుట్టో స్వదేశపయనం

ఢాకా, జూన్ 29

పాక్ ప్రధాని భుట్టో ఐదుగ్గా సర్యాదున అనంతరం నేడు పాకిస్తాన్ తిరిగి వెళ్ళారు

ప్రధాని ముజిబ్‌ను పాకిస్తాన్‌లో పర్యటనకై ఆహ్వానించానని భుట్టో చెప్పారు.

ఇదీలోకం

"మనం ధరలను కంట్రోలుచెయ్య లేకపోయినా వేతనాలనయినా కంట్రోలు చెయ్యాలి."

తుది దశా చర్చలు

ముజిబ్, భుట్టోల మధ్య

ఢాకా, జూన్ 29

బంగ్లాదేశ్, పాకిస్తాన్ ప్రధానులు ముజిబుర్ రహ్మాన్, భుట్టోలు ఈరోజు ఉదయం తుదిదశా చర్చలు జరిపారు

గత రెండు రోజులుగా వీరు మూడు పొడ్లు చర్చలు జరిపారు.

మాస్కోలో చావన్ చర్చలు ముగింపు

మాస్కో, జూన్ 28

భారత్-సోవియట్ యుద్ధ వర్తకాభివృద్ధిపై సోవియట్ నాయకులతో ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చావన్ చర్చలు నేటితో ముగిశాయి.

సోవియట్ ఆర్థిక మంత్రి గోర్బునోవ్‌తో శ్రీ చావన్ నేడు తుదిదశా చర్చలుజరిపారు. చర్చలసందర్భంగా శ్రీ చావన్ ప్రస్తావించిన అంశాలు దాలా ప్రధానమైనవట్టివని, వాటిని పరిశీలిస్తామని సోవియట్ ఆర్థిక మంత్రి తెలిపాడు.

ఇది ఇలా వుండగా, భారత ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ యం. జి. కౌల్ కామెకాన్ అంతర్జాతీయ పెట్టుబడుల బ్యాంక్ అధికారులతో తిరిగి సంప్రతింపులు జరిపాడు.

రామగుండంలో సూపర్ థర్మల్ స్టేషన్

మంత్రి రాజారాం ఆశాభావం

హైదరాబాద్, జూన్ 29

కేంద్రప్రభుత్వంతో సూపర్ థర్మల్ స్టేషన్ ఏర్పాటుకు రామగుండం ఎంపిక జరుగుతుందని విద్యుత్శక్తిమంత్రి శ్రీ జి. రాజారాం నేడు శాసనసభలో విశ్వాసం ప్రకటించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేమూరిపల్లి శ్రీకృష్ణ, శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ఈ స్టేషన్ 2000 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేయగల దన్నాడు.

4000 మెగావాట్లకంటే ఎక్కువ ఉత్పత్తి చేసే పెద్ద థర్మల్ స్టేషన్‌లను ఏర్పరచేందుకు అనువైన ప్రాంతాలు ఎంపిక చేయవలసిందిగా 1973 జనవరిలో కేంద్రప్రభుత్వం ఒక కమిటీని ఏర్పరచింది. డిసెంబరునాటికి నివేదిక సమర్పించాల్సిందిగా ఆ కమిటీని ఆదేశించారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లలో ఒక్కో ప్రాంతం, తూర్పు ప్రాంతంలో రెండు కేంద్రాలను ఎంపిక చేయవలసిందిగా కమిటీకి తెలిపారు. అయితే నివేదికకోసం ఇంకా వేచి చూస్తున్నామని ఇదివరలే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రంతెలిపింది అని మంత్రి చెప్పారు.

ఈ ప్రాజెక్టుకు మొత్తం రు. 250 లక్షలు అవ్వవుతుందన్నారు.

విశ్వవిద్యాలయాల చట్టం సవరణ బిల్లు ఆమోదం

హైదరాబాద్, జూన్ 29

ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల చట్టం సవరణకుసంబంధించిన బిల్లును శాసనసభ, శాసనమండలి ఆమోదించాయి

భద్రాచలం డివిజన్‌ను, మహబూబ్ నగర్ జిల్లాను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి బదిలీ చేయడానికి, ప్రకాశంజిల్లా అంతటిని ఆంధ్రవిశ్వవిద్యాలయానికి బదిలీ చేయడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.

శాసనసభ 27 వ తేదీన, శాసనమండలి నేడు బిల్లును ఆమోదించాయి.

ఆహార సమస్యను తీర్చకపోతే గ్రామాలలో తిరుగుబాటు

బడ్జెటుపై చర్చను ముగిస్తూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ హెచ్చరిక

హైదరాబాదు, జూన్ 29

రాష్ట్రంలో నిత్యం ధరలను అదుపులో పెట్టి, బాక్ డిపోల ద్వారా అమ్మించకపోతే తీవ్ర పరిణామాలు ఏర్పడగలవని, గ్రామాలలో ప్రజలు తిరుగుబాటు చేసే పరిస్థితి ఏర్పడుతుందని శాసన సభలో 85వ జీరో పాటు బడ్జెటుపై జరిగిన సాధారణ చర్చను ముగిస్తూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ హెచ్చరించారు.

బడ్జెటుపై చర్చలో పాల్గొన్న 70 మంది సభ్యులు కాంగ్రెస్ వారితోసహా అందరూ ధరల సమస్య, ఆహార సమస్య, నంపిణీలోలోటు, రైతాంగ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చారని, ప్రభుత్వం మిల్లర్ల మీద, ఉన్నతాధికారులమీదఆధారపడితే సమస్యలు పరిష్కారం కావని అన్నాడు.

శ్రీ వంకా యింకా యిలా అన్నారు:

ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రంలో ధరలు తక్కువని ముఖ్యమంత్రి సమర్థించుకోవటానికి ప్రయత్నిస్తున్నారు, కానీ మనరాష్ట్రం ఆహార ధాన్యాల మన మన్యుద్ధిగా ఉత్పత్తిచేసే రాష్ట్రం. ఇతర రాష్ట్రాలలోని ధరలు యిక్కడివస్తే ఇక్కడ అన్నివస్తువులు ఇద్దలవుతాయి. కేరళలో కూడా ధరలు పెరిగాయని ముఖ్యమంత్రి అన్నారు. అక్కడ వ్యవసాయ కార్మికులకు రోజుకు రు. 7 వేతనంవుంది. అందువల్ల తట్టుకోగలుగుతున్నారు

మన రాష్ట్రంలో ఎంత కష్టపుపడ్డాగా నియ్యం ధర కిలో 1.15 పైసలకు మించ వలసిన పనిలేదు.

ప్రభుత్వం అదనంగా రైతులనుండి నేరుగా నియ్యం సేకరించడంవల్లనూ, మిల్లర్లపై ఆధారపడడంవల్లనూ ధరలు పెరిగాయి. మొదటి పద్ధతిలో రైతుకి లాభదాయకమైన ధరలు అందలేదు. మిల్లర్లకు ఇస్తాకి రు. 3 మార్జిన్ మిగిలింది. రైతులు నియ్యం యిస్తామన్నప్పుడు అధికారులు ఏవో సాకులుచూపి అప్పుడు తీసుకోలేదు. రైతు నియ్యం అమ్మేసుకున్నాక వత్తిడి చేయటం ప్రారంభించారు.

విల్లలు వున్నది ఎక్కడ? కేసులు పెట్టేదిఎవరిమీద?

కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలలో లక్షకొద్దిధాన్యం బస్తాలు మిల్లర్లు దాస్వాములు దాచిపెట్టారు.

నిమా కాలాలు ప్రతి మిల్లునుండీ అయా మిల్లుల శక్తినిబట్టి అంచాలు వసూలు చేసుకుంటున్నారు. పత్రికలలో కనిపించే కేసులు ఇలా అంచాలు యివ్వని చిన్నచిన్న మిల్లులపై దాడులుజేసి పట్టుకున్నవి. నల్గొండ గోదావరి జిల్లాలో 12 కేసులు పట్టుకున్నారు. కాని ఒక్కటికూడా నిలబడలేదు.

వేల బస్తాలు విల్లు చేసినవాడు తప్పించుకోగా, చిన్నరైతులు జైలుకెళ్లి పొందాల్సి వస్తుంది అంటూ వీరవాసరం, తదితర గ్రామాలలోని సంఘటనలను శ్రీ వంకా వివరించారు.

గ్రామాలలో తీవ్రపరిస్థితి

ప్రభుత్వం ఆహారధాన్యాల పరిస్థితిని బాలూకా, పట్టణాలస్థాయివరకే చూస్తున్నదని గ్రామాలలో పరిస్థితి గమనించడంలేదని ఆయన అన్నారు ధాన్య సేకరణ జరిగిన గ్రామాలలో యీరాడు ప్రజలదగ్గర ధాన్యం లేదని. మళ్ళీ పంటలు వచ్చేవరకు తీవ్ర పరిస్థితులు ఏర్పడతాయని తెలిపాడు.

పరిస్థితి యిలాగే సాగితే ....

బాలూకాకు మచ్చుకకు ఇద్దరు దొంగ విల్లదార్లను అరెస్టుచేసి జైలులో పెడితే, ఆ దెబ్బతో ధాన్యం లైవరు వస్తుందని అన్నారు. ఆహారధాన్యాలతో కు వ్యాపారం జాతీయం చేయ్యమని కోరితే ప్రభుత్వం ఎలాగు చేయడు. ఈ ప్రభుత్వవర్గతత్వం ఆవని ఎలాగు చెయ్యనివ్వదు. కనీసం ఏజిల్లాకు ఆ జిల్లాలో పేరరించిన ధాన్యాన్ని అక్కడే గోడౌన్‌లోవుంచి మిగతా ధాన్యాన్ని మాత్రమే యితర రాష్ట్రాలకు పంపవచ్చునన్నారు. జిల్లాలలో ముతక నియ్యం కిలో 2.20 పైసలదాకావుంది. ఆ పరిస్థితి యిలాగే కొనసాగితే ప్రజలు తిరుగుబాటు చేయాల్సినస్థితి ఏర్పడుతుంది. తిండి సమస్యను కాంగ్రెస్‌వాదులతో ముడిపెట్టకండి. మొత్తం గ్రామాలన్నీ తిరుగుబాటు చేస్తే పోలీసులు మాత్రం ఏం చెయ్యగలుగుతారు అన్నారు.

ఏవో డిపోలు పెట్టాము చేశామని చెప్తున్నారు. అధికారులు కాగితాలలో చూపిన డిపోలేవీ పనిచేయడంలేదని విమర్శించారు.

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రాక నందర్భంగా 30,000 మంది పేద ప్రజలు, వ్యవసాయ కార్మికులు పేరాలు పెంచాలని కోరారు అని శ్రీ వంకా అనగానే ముఖ్యమంత్రి కలుగజేసుకొని "వారంతా కాంగ్రెస్ వారు, కమ్యూనిస్టులు కారు" అన్నారు.

శ్రీ వంకా: తిండికి లేకపోతే కాంగ్రెస్ వారైనా, కమ్యూనిస్టులైనా తిరుగుబాటు చేస్తారు. గ్రామాలలోని వ్యవసాయ కార్మికుల వేతనాలు జీవనవసర్తి పెంచడగు పర్యవసిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు.

ఇరిగేషన్ పనులకు రు. 37 కోట్లు యిచ్చామని అంటున్నారు. యీనాటి ధరల ప్రకారం కోటి రూపాయలంటే 30 లక్షలు మించి పనులు చెయ్యడు అని శ్రీ వంకా అన్నారు.

ఇప్పటివరకు ఇరిగేషన్‌మీద ఖర్చు పెట్టింది అంతా రైతులనుంచి వసూలు చేసేదేనని, ప్రభుత్వం కొత్తగా ఏమీ కాదని అన్నారు. కేంద్రం యిచ్చిన

(మిగతా 3 వ పేజీలో)

జులై 1 నుంచి చౌక దుకాణాల పెంపు

శాసన మండలిలో మంత్రి వెల్లడి

హైదరాబాద్, జూన్ 29

విద్యుత్ శాఖ పరిధి పరిధులు ధరల పెరుగుదలను అరికట్టడానికి జులై 15 లేదీ నుంచి చౌకదుకాణాలకు ఎక్కువ మొత్తంలో నియ్యాన్ని విడుదల చేయడానికి, మిగిలిన ప్రాంతాలలోకూడ చౌకదుకాణాల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మున్సిపల్ పాలనామంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేటి శాసన మండలిలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆహార మండలాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేయలేదని, చెక్‌పోస్టులను మాత్రమే రద్దుజేసినదని ఆయన తెలిపారు.

వినియోగదారులు తమ స్వంత వినియోగం కోసం ఆహార ధాన్యాలను రాష్ట్రంలో ఎక్కడికైనా తీసుకపోవచ్చునని, ఆ యిత్తడి మిల్లర్లను, వ్యాపారులను అదుపులో పెట్టడానికి ఆహార మండలాలు యింకా అమలులో ఉన్నాయని ఆయన వివరించారు.

రాష్ట్రంనుంచి యితర రాష్ట్రాలకు ఆహార ధాన్యాల దొంగరవాణాను నిరోధించడానికి రాష్ట్రప్రభుత్వం అవసరమైన చర్యలన్నిటినీ గైకొంటున్నది. వినియోగదార్లకు నియ్యం సరఫరాను సమర్థవంతం చేయడానికిగాను ఉత్పత్తిదారు, వ్యాపారులనుంచి నియ్యాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నదని ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో ఆహారకార్పొరేషన్ కార్యకలాపాలను విస్తరించడానికి పౌరసరఫరాల కార్పొరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నదని ఆయన అన్నారు.

ధాన్యసేకరణను ప్రస్తావిస్తూ లక్ష్యం 6 లక్షల టన్నులు కాగా యింతవరకు 7 లక్షల టన్నులను రాష్ట్రప్రభుత్వం సేకరించిందని, చివరికి ఆ సేకరణ 8 లక్షల టన్నులకు చేరవచ్చునని ఆయన తెలిపారు.

శ్రీ గుంటూరు బాపయ్య (సి. పి. యం.) స్వంత నాడకానికి తెచ్చుకొని నియ్యాన్ని అధికారులు పట్టుకుంటున్నారు. వద్దని ప్రభుత్వం ఉత్తర్వు చేసిందా?

మంత్రి: పట్టుకోవాడదని ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

శ్రీ ఎన్. ఎస్. రాజు (జనసంఘం): కృష్ణా, గోదావరి జిల్లాలలో ధరలు పెరగడానికి దొంగ రవాణా ప్రధాన కారణం. దీనికి తగు కట్టుదిట్టాలైనా చేశారా?

మంత్రి: చేశాం. కొంతమందిని అంతరంగిక భద్రతా చట్టంక్రింద అరెస్టు చేశారు. అంతే మొత్తం అగిపోయిందని చెప్పడంలేదు.

శ్రీ పై. వి. కృష్ణారావు (కమ్యూనిస్టు): తెలంగాణా జిల్లాలనుండి ఇతర ప్రాంతాలకు వస్తువులు తరలిస్తున్నారు. ఎందుకో తెలుపుతారా?

మంత్రి: దీనికి ప్రధానకారణం అధిక ధరలు. ప్రత్యేకంగా వరంగల్ జిల్లా జిల్లా నుండి ఈ తరలింపు జరుగుతూవుంది.

శ్రీ పై. వి. కృష్ణారావు: గ్రామీణ ప్రాంతాలలోకి తరుగు ప్రాంతాలకు సంతకు నియ్యాన్ని పరవాలా చేశారు?

మంత్రి: ప్రత్యేక ప్రశ్న వేయండి.

అధ్యక్ష స్థానంలోగల సభ ఉపాధ్యక్షులు శ్రీ ముక్కపాటి సాంబశివరావు కల్పించుకొని కొన్ని వివరణలను సభముందుంచవలసిన తెలిపారు.

శ్రీ వి. పి. రామారావు: కృష్ణా, గోదావరి జిల్లాల్లో ధరలు పెరగడానికి కారణమేమిటి?

మంత్రి: దొంగరవాణా ప్రధాన కారణం.

ఎరువుల కారుకి పాతిక లంచం

హైదరాబాద్, జూన్ 28

ఎరువుల కొరతమీద పలువురు రైతు ఇతనే అని ధృవీకరించి సంతకం చేయడానికి కరణాలు కొద్ది ఒక్కంటికి రు. 25 లు అందంఅడుగుతున్నారని కమ్యూనిస్టుసభ్యులు శ్రీ నాగిరెడ్డి నేడు శాసనసభలో చెప్పారు

అనధికార తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఆయన పై విధంగా చెప్పారు

జి. వో. ప్రకారం వ్యవసాయ డిమాండ్ స్టేజర్ రైతుకు కొద్ది ఇవ్వాలని వుంది. కొద్ది కోసం రైతు వేలితే కరణాన్ని తీసుకరా కొద్ది ఇస్తారని డిమాండ్ స్టేజర్ అంటున్నారు.

కరణం లంచం అడుగుతున్నాడు. ఇది కావాలంటే రుజువు చేస్తాము ఒకవేళ కరణం సంతకం అయినా, తర్వాత తహశీల్దార్ సంతకం అవసరమని. తహశీల్దార్ రైతుకు సులభంగా సంతకం పెడతారా? పెట్టనా బాలూకా మొత్తంమీద ఎన్ని వేలు పెట్టగలడు? దానికి రైతు ఎంత ఖర్చు పెట్టుకోవాలి? అని శ్రీ నాగిరెడ్డి ప్రశ్నించారు.

తమ వియోగవర్గంలో ఇప్పటికి 16 శాతం కొద్దులు కూడా ఇవ్వలేదని, ఒక ప్రక్క పంటల సమయం వచ్చేసిందని, ఎరువులు వచ్చి నిల్వలు వున్నాయని ఆయన తెలియ పరిచారు.

శ్రీని చెట్టుకు కట్టి కొట్టి చంపిన ఘటన

హైదరాబాద్, జూన్ 29

విజయనాథ్ జిల్లా ఎల్లారెడ్డి తాలూకా శివ రామపల్లి గ్రామంలో చేతబడిచేస్తున్నారనే నెపంతో స్థానిక భూస్వాములు శ్రీమతి కట్ట రాజమ్మను చెట్టుకుకట్టి దాడుల సాంపలను గురిచేసి తరిమివేసిన సమస్త నలుగురు వ్యక్తులు యిప్పటివరకు అరెస్టు కాబడినట్లు మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి శ్రీ కృష్ణమూర్తియాయుడు నేడు శాసనమండలిలో తెలిపారు.

సమస్త వివరాలు వికారాబాద్ పోలీసులకు విడిచామే.

కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ కె. యల్. నరసింహారెడ్డి ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి మంత్రి జవాబు చెబుతూ పై విషయం చెప్పారు.

త్వరలో 5 లక్షల ఎకరాల బంజరు భూముల పంపిణీ

శాసనసభలో బడ్జెట్‌పై చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూన్ 29

రానున్న అయిదారు మాసాలలో రాష్ట్రంలోని 5 లక్షల ఎకరాల బంజరు భూమిని పంపిణీ చేస్తామని, అందులో ప్రత్యేక విభాగాన్ని నియమిస్తామని నేటి శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలియజేశారు.

బడ్జెట్ పై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ జులై 2 వ తేదీ నుండి ఇక్కడ జరిగే కలెక్టర్ల సమావేశం సందర్భంగా ఆయా జిల్లాల శాసన సభ్యులను రావించి కలెక్టర్ల సమక్షంలోనే దీనికి సంబంధించిన వివరాలను చర్చిస్తామని అన్నారు.

భూసంస్కరణలు

వచ్చే పార్టమెంటు సమావేశంలో తప్పనిసరిగా రాజ్యాంగంలోని 9 వ షెడ్యూలులో భూసంస్కరణల చట్టాన్ని చేర్చడం జరుగుతుందని, తరువాత దాన్ని వెంటనే అమలుజరుపుతామని ముఖ్యమంత్రిఅన్నారు.

ఈ సంవత్సరంలోనూ, వచ్చే సంవత్సరంలోనూ హరిజనులకు ఇండ్ల స్థలాలను కేటాయించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని అన్నారు.

రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులు, పారిశ్రామిక కార్మికులు పేలు వున్న ప్రాంతాలలో చౌక దుకాణాలు అవసరమైనన్ని తెరవడం జరుగుతుందని, ముతకనియ్యం కిలో ఒకటికి రు. 1.40 పైసలకు అమ్మిస్తామని అన్నారు.

ఇప్పటి నుండి అక్టోబరు వరకు ఈ నాలుగు మాసాలలో ప్రజలకు ఇబ్బంది లేకుండా నియ్యం సరఫరా చేయవలసిందే అటు పైపే ఎలాంటి యిబ్బంది వుండకూడదని, ధరలను అదుపు చేయడం సాధ్యమౌతుందని అయన అన్నారు.

జులై నుండి చౌక దుకాణాలను తెరవడం పారంభిస్తామని అన్నారు.

హైదరాబాద్ అభివృద్ధికి పథకాలు

ఇంద నగరాలలో రవాణా అభివృద్ధికి ప్రతి సంవత్సరం రు. 3 కోట్లు మంజూరు చేయటానికి కేంద్రం అంగీకరించిందని అన్నాడు.

దేశంలోని యితర మెట్రోపాలిటన్ నగరాలతో బరాబరగానగరాలను కూడా అభివృద్ధి పరచడంకోసం పథకాలు చేస్తున్నామని కనీసం రు. 10 కోట్లతో నగరాన్ని సుందరంగా నిర్మించేందుకు పథకాలను రూపొందిస్తున్నామని అన్నాడు.

కేంద్రం ఈ సంవత్సరం ఒక్క కోటి రూపాయలు విడుదల చేసిందని అన్నాడు. బ్యాహక్ పథకాన్ని రూపొందించి, ప్రణాళికా సంఘం ముందు పెడతామని, తన్నుకు సరిగా కనీసం రు. 10 కోట్లు సాధించుకోగలుగుతామనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

రాష్ట్రంలో చేపట్టిన మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తయ్యేవరకూ కొత్తవి చేపట్టబోమని ముఖ్యమంత్రి చెప్పారు.

నాగార్జునసాగర్, పోచంపాడు, గోదావరి, మంజీరాలను 5 వ ప్రణాళికలోనే ఎలాగైనా పూర్తిచేయడానికి కృషిసల్పుతున్నారు.

నాగార్జునసాగర్ ఎడమకాల్వ నీరు వచ్చే నెల నాటికి పొలేరు వరకూ, వచ్చే ఏడాది జూలైనాటికి మునేరువరకూ వెళుతుంది. ఇప్పుడు, కృష్ణాజిల్లా జగ్గయ్యపేట, నందిగామ తాలూకాలకు నీరు సరఫరా చేస్తామని తెలిపాడు.

ఆయకట్టు నీరు అందని గుంటూరు జిల్లా, పశ్చిమ, తీసుకువెళ్తాం. పోచంపాడుకు తగిన డబ్బులేదు. ప్రపంచ బ్యాంకు సాయంకూడా ఇంకా రాలేదు. ప్రాజెక్టులు కడుతున్నప్పటికీ అయకట్టు అభివృద్ధి కావడంలేదు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తామని "వాటర్ మేనేజ్‌మెంట్" ఎరియా అథారిటీలను నెలకొల్పుతామని అయన చెప్పాడు.

ఈ కమాండ్ ఏరియా అథారిటీలకు రెవిన్యూశాఖకు సంబంధించిన అధికారాలతో పాటు నీటి పారుదలశాఖ అధికారాలు కూడా ఇస్తామని అయన తెలిపారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు, ఇతర పెండింగ్ ప్రాజెక్టులను కూడా అభివృద్ధి పరచడంకోసం పథకాలు చేస్తున్నామని కనీసం రు. 10 కోట్లతో నగరాన్ని సుందరంగా నిర్మించేందుకు పథకాలను రూపొందిస్తున్నామని అన్నాడు.

కేంద్రం ఈ సంవత్సరం ఒక్క కోటి రూపాయలు విడుదల చేసిందని అన్నాడు. బ్యాహక్ పథకాన్ని,

విశాలాంధ్ర

1974 జూన్ 30 ఆదివారం

పూర్తికాని ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నడో ప్రారంభించబడి నిధుల కొరతవల్ల యింకా నిర్మాణం పూర్తికాని ఇరిగేషన్, విద్యుత్ ప్రాజెక్టుల సమస్య అంతకంతకూ తీవ్రతరమవుతోంది. అనుకొన్న నాటికి- మొదట వేసుకొన్న అంచనాల మేరకు నిర్మాణం సాగకపోవడంవల్ల వాటి వ్యయం కూడా పెరిగిపోతున్నది. నిధులు లేవు కాబట్టి నిర్మాణం సాగదు. నిర్మాణంలో జాప్యంవల్ల వ్యయం పెరిగిపోతుంది. ఈ పెరిగిన వ్యయం మేరకు అదనపు నిధులు సమకూరేదెలా అన్నది ఒక చిక్కు సమస్యగా, విషచక్రంగా తయారైంది.

విస్తృత జాతీయ ప్రయోజనాలు, ఆహారోత్పత్తి అవసరాల దృష్ట్యా నాగార్జున సాగర్, శ్రీశైలం లాంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యతను కేంద్రం స్వీకరించి యిప్పటికే ఎంతో ఆలస్యమైన వాటిని పూర్తి చేయాలని కోరుతూ రాష్ట్ర శాసనసభలో శుక్రవారంనాడు ప్రతిపాదించబడిన అనధికార తీర్మానంపై చర్చ సందర్భంగా అన్ని పక్షాలకు చెందిన ప్రముఖులు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ తీర్మానమూ, అందుకవసరమైతే ఈ విషయమై కేంద్రంపై వత్తిడి తెసుకొనిరావడానికి పార్టీ విభేదాలతో సమిత్తంలేకుండా రాష్ట్ర శ్రేయస్సు, పురోభివృద్ధి కాంక్షించే వారంతా ఏకగ్రీవంగా ఆందోళనకు సన్నద్ధం కావాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ వేముల పల్లి శ్రీకృష్ణ ప్రభృతులు చేసిన విజ్ఞప్తి కూడా సముచితమైనవనడంలో అత్యుక్తి ఏ మాత్రం లేదు.

ఇరవై ఏళ్ళ క్రితం రు. 90 కోట్ల అంచనాతో రాష్ట్ర ప్రభుత్వం చేబట్టిన నాగార్జునసాగర్ నిర్మాణం యింకా పూర్తి కావలసివుంది. ఇప్పటికే దానిపై దాదాపు రు. 200 కోట్లు వెచ్చించడం జరిగింది. ప్రాజెక్టు పూర్తి చేయడానికి, కాల్వల పనికి, ఆయకట్టు అభివృద్ధికి యింకా ఎంత మొత్తం అవసరమో ప్రస్తుత ధరల పరిస్థితినిబట్టి యింతు యిప్పుడు జెప్పజూనుకోడం సాహసమే అవుతుంది. అలాగే శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు పెట్టుబడి మొదట ప్రారంభించినపుడు వేసిన అంచనా రు. 46 కోట్లు. ఇప్పటికి తాజాగా సవరించబడిన అంచనాల ప్రకారం అది రు. 126 కోట్లకి - అంటే మూడు రెట్లు - పెరిగింది. బహుళార్థ సాధక ప్రయోజనాల దృష్ట్యా దానిని యిరిగేషన్ ప్రాజెక్టుగా తీసుకోవాలన్న న్యాయమైన రాయలసీమ ప్రజల కోర్కె తీర్చడానికి అవసరమైన మొత్తం యిందులో చేర్చబడలేదు.

కేంద్రం చేబట్టకుండా, కనీసం ప్రణాళికేతర కేటాయింపుల్లో భాగంగానైనా ప్రత్యేకమైన అదనపు సహాయం యివ్వకుండా వీటి నిర్మాణాన్ని ఐదవ ప్రణాళికా కాలంలో పూర్తి చేయడం సాధ్యం కాని పని. శాసనసభా చర్చ సందర్భంగా ఇరిగేషన్ మంత్రి సమాధానంలో ఐదవ ప్రణాళికా పెట్టుబడుల్లో భాగంగానే వాటికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని కేంద్రం చెప్పినట్లు వెల్లడించారు. అసలే కోత పడిన ప్రణాళిక కేటాయింపుల్లో యిది సాధ్యమా అన్న సందేహం కేంద్రానికి కలిగినట్లు లేదు సరికదా రాష్ట్ర ప్రభుత్వానికైనా వున్నట్లు మంత్రి, ముఖ్యమంత్రి సమాధానాల్లో వ్యక్తం కావడం లేదు. పైగా తీర్మానాలు చేసి కేంద్రాన్ని యిబ్బంది పెట్టడం వల్ల ప్రయోజనం వుండదని వారు అదుర్దా పడటం విడ్డూరంగా వుంది. వాస్తవానికి యిలాంటి సమస్యలపై తీర్మానాలు, సదస్సులు, ప్రజా సమీకరణ రాష్ట్ర ప్రయోజనాల సాధన కుపయోగపడతాయనేది వారికి తెలియదా?

సాగర్ నిర్మాణం పని త్వరితి పరచేందుకని కేంద్రాన్ని ప్రణాళికేతర సహాయంగా ఈ ఏడాది రూ. 10 కోట్లు యివ్వవలసిందిగా అభ్యర్థించామని, ఈ విషయమై చర్చలు జరుగుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలోనూ, మొన్నటి చర్చలోనూ ముఖ్యమంత్రి వెల్లడించారు. వందలకోట్ల విదేశీ మారకం వెచ్చించి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడానికి వెనుదీయని కేంద్ర ప్రభుత్వం, స్వయం పోషకత్వానికి దోహదం చేసే ఈ రకమైన ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా పరిగణించి నిర్మాణ బాధ్యతలను చేబట్టాలి. వాటిని పూర్తి చేసేందుకు రాష్ట్రాలకు అవసరమైన సాయం చేయడమైనా కనీస కర్తవ్యం, త్వరలో సాగర్ దగ్గించనున్న కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ పర్యటన తర్వాతనైనా, కేంద్రం అదనపు సాయం విషయమై నిర్దిష్టమైన ప్రకటన చేస్తుందని ఆశిస్తున్నాం.

2 లక్షల కార్మికుల కడుపుకొట్టిన లే ఆఫ్

బెంగళూరు, జూన్ 28

విద్యుత్ సంక్షోభం వలితంగా కర్ణాటక రాష్ట్రంలోని 3 లక్షలపారిశ్రామిక కార్మికుల్లో 2 లక్షల మంది పాక్షికంగా కానీ పూర్తిగా కానీ లే ఆఫ్‌కు గురయ్యారని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ ఎమ్. ఎమ్. యాహ్యా నేడిక్కడ విలేకరులతో అన్నారు.

లే ఆఫ్ కాలాన్ని కెంపులుగా పరిగణించి ఆ కాలంలో కార్మికులకు పూర్తి వేతనాలు ఇవ్వవలసిందిగా ప్రధాన పరిశ్రమలకు ప్రభుత్వంవిజ్ఞప్తి చేస్తుందని మంత్రి తోమే ఇన్నారు.

ప్రధాన పరిశ్రమల్లో 75 శాతం కార్మికులు లే ఆఫ్‌కు గురయ్యారన్నారు.

"జులై 12 నుండి బీహార్ ఆందోళన ఉధృతం"

శ్రీ కర్పూరీఠాకూర్

పాట్నా, జూన్ 27

బీహార్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనను జులై 12 నుండి ఉధృతం చేస్తామని యస్, యస్, ఏ. నాయకులు శ్రీ కర్పూరీఠాకూర్ నేడిక్కడ తెలియజేశారు.

ప్రస్తుత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని బూటకం చేసిందని, శేషం పంపాయంలాంటి అది అరికారంలో కొనసాగుతున్నదని చెప్పుకున్నారు. అయితే అసంతృప్తితో వున్న ప్రజలు ప్రభుత్వాన్ని గద్దెదించక మానరని చెప్పారు. ఆందోళనను శాంతియుతంగా జరుపుతామని చెప్పుకున్నారు.

రైల్వే సమ్మెపట్ల, మార్క్సిస్టుపార్టీ

నాయకత్వంలో ప్రజలంగానున్న వర్గం అనుసరించిన వైఖరి దురదృష్టకరమైనంత స్పష్టంగా యీవిషయాన్ని మరొకసారి రుజువుచేయ్యలేదు రైల్వేసమ్మె కార్మికవర్గం ప్రదర్శించిన వీరోచిత సమైక్యతకు ఒక అపూర్వమైన నిదర్శనం: భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు ఏటు వంటి అవకాశాన్ని తెరిచిందా మహత్తరమైన సమ్మె: న్యాయబద్ధమైన తమ త్రిసూత్ర సాధన కోసం 20 లక్షల మంది కార్మికులను లోకి ఉరికిన సందర్భమది. భారత రాజకీయ రంగాన్ని అది జాతీయ స్థాయిగా ఊపివేసిన ఉజ్వల పోరాటమది. అద్భుతమైన భవిష్యత్తులో జరగబోయే మహత్తర ఉజ్వల నాందీ ప్రస్తావన ఆ పోరాటం.

రైల్వే కార్మికుల కోర్కెల డిమాండ్ల విషయంలో తక్షణ, సర్వవసరమేమిటి. ప్రభుత్వ సహకారంపై కార్యకర్తలు గుర్తించవేలాది రైల్వే కార్మికులు ఎన్నికలకాలం పడుతున్నారన్న విషయాన్ని అలా వుంచి నట్లయితే, రైల్వే సమ్మె, కార్మికవర్గం చుట్టూ ఒక నూతన కాంతి వలయాన్ని కల్పించింది. భారతదేశంలో యూనిడ్డ కొంటున్న కార్మికవర్గపు దారి, కార్యక్షేత్రాన్ని దిశా లంగా నూదించింది రైల్వే సమ్మె.

మరి, అటువంటి రైల్వే సమ్మెపట్ల, మార్క్సిస్టుపార్టీ నాయకత్వంలోని ప్రజలమైనవర్గం అనుసరించిన వైఖరి ఏమిటి? మొదటిది, రైల్వే సమ్మెను తన సంకుచిత ప్రయోజనాలకోసం వాడుకోవేయడం అని కార్యం కావస్తుంది, రైల్వే కార్మికుల ఐక్యతను దెబ్బ కొట్టడం. ఎత్తుగడల రీత్యాచేసిన సమ్మె విరమణను కమ్యూనిస్టు పార్టీ పైనా, ఎ. ఐ. టి. యు. సి. పైనే కాకుండా, జార్జి ఫెర్నాండెజ్ పైనా, కార్యాచరణ కమిటీలోని యితర నాయకులపైనా బురద చల్లడానికి వినియోగించుకోవడం.

ఒంటెకు ఉన్మాదం

జార్జ్ వాడి ప్రభుత్వంపైన కాదు, రైల్వే బోర్డుపైన కాదు, మితవాద అభివృద్ధి నిరోధక శక్తులపైన కాదు, కమ్యూనిస్టుపార్టీ పైనా, వామపక్ష కాంగ్రెస్ వాదులపైనా సోవియట్ యూనియన్ పైనా కాకుండా, కార్యాచరణ కమిటీలోని యితర నాయకులపైనా బురద చల్లడానికి వినియోగించుకోవడం.

సోవియట్ వ్యతిరేక నిందారోపణలు

సోవియట్ యూనియన్‌పై ఓ పెద్ద ఏనుగుతో, ఆయన యీ రోజుకి వరకాక్షకు చేసుకుంది. సోషలిస్టు నాయకత్వం "మార్క్సిస్టు - లెనినిస్టు వర్గ విశ్లేషణకు వలాం కొట్టింపబడ, "అమెరికా (ఇందిరా గాంధీ)పై ఈగలాలుండా" దూస్తోందట. అమెరికా "అభివృద్ధి నిరోధక విదానాలన్నింటికి ఏ పేరో సంకాలుపెట్టి కల్పిస్తోంది"ట ఆవిడగారి ప్రతిష్ఠను అకాశానికెత్తుతోందట. జార్జి యూరపియన్ పార్టీ వర్గాల యిందువందిమాగధ స్తోత్రాలు చేసి దళపతిగా వారిందట. "ఈ సోషలిస్టు మహానాయకుడు దుస్సలహాలను చూసి మోసపోకుండా, మన కార్మిక వర్గమూ, ప్రజాతంత్ర శక్తులూ పరిణతి ప్రదర్శించాలి"ట.

అంటే, మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగానూ, రైల్వే కార్మికులకు జార్జి ప్రధాన కర్తగానూ చూస్తున్నారు — వాళ్ళెవరో తెలుసాండి - పమూనాదరెడ్డీ, వి. వి. గిరి, భారత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వమూ, సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ! రైల్వే కార్మికుల వర్గపైత్యాన్ని చూపించిందంటూనే, పెంపొందించడానికి సుందరయ్యగారి అవగాహన పరిణతికి మరాకాష్ట విప్లవ పార్టీ తీవ్రంగా విమర్శించి. అటువంటి పని వారి కార్యక్రమం కింది నేలను కొలిచి చేస్తుందనీ, మితవాద అభివృద్ధి నిరోధకుల చేతుల్లోకి వాళ్ళను నెడుతుందనీ, హెచ్చరిక చేసింది కూడా.

కాని, సుందరయ్యగారు, ప్రగతికి ఆ కాంగ్రెస్‌వాదుల యీ హీన తత్వపు ఆధారం చేసుకొని, ఒంటెత్తు ఉన్మాదం ప్రకోపంతగా, కమ్యూనిస్టుపార్టీ వాళ్ళ పుట్టెలో పుట్టిన (భమల్లో తత్వ), కాంగ్రెస్‌లో ప్రగతికాలు రేకెత్తిస్తాయనీ అని ప్రకటించడానికి వెనుకాడ లేదు. కాంగ్రెస్‌లో ప్రగతి కిరణాలే లేవు. కాంగ్రెస్‌ను త్రోసి పారేస్తేగాని, అసలు ప్రగతికారమన్న విషయాన్నైనా ఊహించలేనంత పోయారాయనగారు!

ఇక చూసుకోండి సుగతికి కాంగ్రెస్ అనుబంధమైనా, అందులో నూరుపూలరెడ్డిపైనా సుందరయ్యగారు "ప్రగతికి కార్మికసంఘ గారు రద్దయిపోయి 'సోషలిస్టు పోరమ్' ప్రముఖ నాయకులు, తన ఆత్మగౌరవాన్నీ, సోషలిజాన్ని దిగమింగి, ఇందిరాగాంధీ ప్రభుత్వానికి తమ పేరణ కొనసాగిస్తున్నారు" అంటూ దెప్పిపొడవడం

భారత రాష్ట్రపతి గిరిని కూడా ఆయన విడిచిపెట్టలేదు. "తమరేమో భారత రాష్ట్రపతి అయిన గిరిగారికి, పదిరిపోవడ తన తమ పదికి రాజీనామా అవ్వాలన్న ఆలోచన స్ఫురించలేదు" అన్నారు

మార్క్సిస్టు పార్టీ

విచ్ఛిన్న ధోరణిలో సరికొత్త దశ

మార్క్సిస్టుపార్టీ, నాయకత్వంలో ప్రాబల్యంలో వున్న వర్గం, కార్యాచరణ క్రమంలో కార్మికవర్గం యొక్క, కష్టజీవులయొక్క సమైక్యత అంటే, ఏవరీతంగా భయపడుతూ వుంటుంది, అటువంటి భిన్నతను, ఎంతకాలం వీలంటే అంతకాలం రాకుండా చూడటానికీ, అది బాధ్యపడి పడగానే దాన్ని భగ్నం చెయ్యడానికీ తంటాలు పడుతుంది. యిదీ, వాళ్ళ రాజకీయ అవగాహనకీ, పంథాకీ గీటురాయి. మార్క్సిస్టుపార్టీ పుట్టుకే చీలికనుంచి సర్వ లెట్ల చేత మరో మూరది చీల్చబడింది. మరిన్ని చీలికలకు అభిముఖంగా అది సాగిపోతోంది.

మార్క్సిస్టుపార్టీ, నాయకత్వంలో ప్రాబల్యంలో వున్న వర్గం, కార్యాచరణ క్రమంలో కార్మికవర్గం యొక్క, కష్టజీవులయొక్క సమైక్యత అంటే, ఏవరీతంగా భయపడుతూ వుంటుంది. అటువంటి భిన్నతను, ఎంతకాలం వీలంటే అంతకాలం రాకుండా చూడటానికీ, అది బాధ్యపడి పడగానే దాన్ని భగ్నం చెయ్యడానికీ తంటాలు పడుతుంది. యిదీ, వాళ్ళ రాజకీయ అవగాహనకీ, పంథాకీ గీటురాయి. మార్క్సిస్టుపార్టీ పుట్టుకే చీలికనుంచి సర్వ లెట్ల చేత మరో మూరది చీల్చబడింది. మరిన్ని చీలికలకు అభిముఖంగా అది సాగిపోతోంది.

రచయిత:

అతనికంటె మనుషు

బి. టి. రణదివే

సుందరయ్యగారిలాగుండుకెళ్ళిపోతుంది. బి. టి. రణదివేగారు వెరకవరదాకా మరి 'పీపుల్స్ డెమొక్రసీ' జూన్ 2వ తేదీ సంచికలో అయన తన వ్యాసాన్ని "జార్జి ఫెర్నాండెజ్‌తోటాటు జైలులో వున్న నాయకులు నిష్టదాయకమైన సలహా యిన్నాడు" అంటూ విసుర్లతో ప్రారంభించారు. విచ్ఛిన్న కార్యక్రమం అనుసరుకు నెన్నుతో పెట్టిన విద్యే కదా! రైల్వే కార్మికుల జాతీయ సమన్వయ కమిటీ సభ్యుల్లో అయనున్న జార్జికీ, జైళ్ళలో వున్నవారికీ మధ్య తంపులూ పెట్టవారనుకున్నారు.

సమ్మె విరమణ అన్నది, తప్పుడు అంకెల ఆధారంగా జరిగిందని అయనగారి వాదం. "మూడవ వారం నాటికి అర్థిక వ్యవస్థ కూలిపోయే స్థితికి దిగజారింది. ప్రభుత్వం, అదికారులు జెంపేటెత్తిపోయి, దిక్కు తెలియని స్థితిలో వచ్చారు...రైల్వే సమ్మె పలితంగా అర్థిక, రాజకీయ, పార్టీల మధ్య రంగాల్లో సంక్షోభ స్థాయిని మహోన్నత స్థాయికి చేరుకుంది. పరిగా అలాంటి తుణంలో ఎవరికంగా నాయకత్వం సమ్మెను విరమించాలని నిర్ణయించి, సంప్రదింపులద్వారా తక్కువ నష్టాన్నాన్ని పొందించుకునే అవకాశాన్ని కార్మికులకు లేకుండా చేసింది." అని అయనగారి అంతన.

పోతే రైల్వే కార్మికులకు అనుకూలంగా మారుతున్న సమ్మె కొనసాగకుండా కుట్రాధికారులూ అర్థిక సహాయపడ్డారు. కమ్యూనిస్టు పార్టీలు ఎ. ఐ. టి. యు. సి. వ్యక్తిగతంగా దాగేశాయని అయన ఆరోపించారు. "సమ్మె ప్రభావం పడ రాకుండించిందో లేదో, రైల్వే కార్మికుల దాటికి తట్టుకొనే శక్తి ప్రభుత్వంలో క్షీణించిందో లేదో, యిహ సమ్మెను అపుచేసేదాకా నిద్ర పట్టకుండా తొందర కలిగింది కమ్యూనిస్టు పార్టీకి. ప్రతిరోజూ, ప్రతి క్షణం గణనకు వస్తున్న సమయమది. ప్రభుత్వాన్నెలాగైనా ఒత్తిడి చెయ్యాలని కమ్యూనిస్టులు తమ యావత్తు శక్తి యుక్తులూ వినియోగించి వారంరోజు.

"కార్మిక యీ ప్రయత్నం ధర్మమా అని యీ సమ్మెకాలంలో జరిగిన మహత్తరమైన పోరాటం జరగలేనివిధంచుకున్న యీ ట్రేడ్ యూనియన్ పోరాటానికి విద్రోహం జరిగింది, పలితంగా అది చిందరవందరై పోయింది. కార్మికులూ, వారి సంఘాలూ లెక్కలేనన్ని కష్టాలను, కడగండ్లను దైన్యాన్ని అనుభవించాల్సి వచ్చింది.

జాతీయ సమన్వయ కమిటీ కాయకర్తలలోని అత్యధిక సంఖ్యాకులపై రైల్వే కార్మికులను ఉసిగొల్పడం కాక వేరే యేమిటి? కార్మికుల క్రోధాన్ని తప్పుమార్గం పట్టింది. వారి వర్గ చైతన్యాన్ని ముందుకు చేసే పాత విప్లవోన్ముఖ ప్రయత్నం తప్ప, వేరే ఏమిటి?

ఎవరికి తెలియదీ రణదివే సంకలనం 1949 మార్చి 3 నాటి రైల్వే సమ్మెను యీ నాటివరకు ఉపసంహరించు కోవిమహా విడుదీయన? అది ట్రేడ్ యూనియన్ ఉద్యమం కాదియుండి, లేక, కమ్యూనిస్టు ఉద్యమం కాదియుండి, యితరులు దిగజార్చ తరంది క్రమంది విప్లవంగా దాన్ని ఎదిచ్చినం చేస్తేగాని విప్లవోదీపకమైన, అయితే, అప్పుడనకాత్తూ రైల్వే కార్మికుల్లో ఈయనగారి మాట పట్టించుకొనే వారు, అనలంటూ వుంటే, పట్టుమని నది మంది వుండేవు.

ఇంతకన్న అర్థవ్యవస్థం, పీపుల్స్ డెమొక్రసీలో జూన్ 19న వెలువడ్డ మార్క్సిస్టు పార్టీ పొలిటిక్ బ్యూరో 'సమీక్ష'లో సమైక్యతపై కలిగిన నష్టపరిణామం తండ్రి. అలాంటి భారత రైల్వే సెంట్రల్ నాయకత్వంలో ఒక విభాగం ప్రదర్శించిన అలసత్వతలను వివరించి చెప్పండి. ఇతన్ని చేస్తూ, ప్రదానంగా మీ విమర్శనంలా అలాంటి భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకత్వం చేసిన విద్రోహంపై కేంద్రీకరించండి. వాళ్ళ అనుసరించిన వర్గ సంకుచిత దాన వర్తకపానమే యిది అని తెలియ చెప్పండి" అంటూ అందులో తన పార్టీ యూనిట్లన్నింటికీ అదేశమిచ్చింది మార్క్సిస్టు పార్టీ పొలిటిక్‌బ్యూరో.

ఏ. ఐ. టి. యు. సి పై మీ విమర్శనంలా కేంద్రీకరించండి, అదేగా "విద్రోహముకా" అని రాయండి - యిదీ మార్క్సిస్టు పార్టీలో యీనాడు ప్రబలంగా వున్నవర్గం తన పట్టుని కిస్తున్న సలహా, వీరోచితమైన పోరాటం జరిపిన రైల్వే కార్మికులకు వెన్నుచేసే అపూర్వమైన మార్గం!

రైల్వే సమ్మె సందర్భంగా, మార్క్సిస్టు పార్టీ నాయకత్వంలోని ప్రజలంగా వర్గ సహకారం చిన పాత ఉజ్జ్వలమైనదేమీకాదు. దానికి జార్జ్ అవకాశవాద, తప్పుడుఅవగాహనే కారణం

ప్రహ్మాండమైన ఒకానొక పార్టీ యొక్క

శ్రీ మెహిత్ సేన్

పోరాట నిర్వహణ కాదు దాని ఆశయం. "వ్యక్తిస్థానపై పోరు తిరుగుబాటు" దాని ఆశయం ప్రజలు అందుకు సంసిద్ధులై వుంటే, సమైక్యమై వుంటే, తగిన నాయకత్వం కొరవడుతుంటే, అందులో తప్పేమీ మాత్రమూ లేదు.

రైల్వే కార్మికులు, యితరులు కనకదేశ తరిలలో అత్యంత మహత్తర పోరాటానికి సిద్ధంగా వున్నారుగాని, యీ విధమైన కార్యాచరణకు సిద్ధంగా లేకున్న సమయం, మార్క్సిస్టుపార్టీ నాయకత్వంలో ప్రాబల్యం కలిగిన వర్గానికి తెలియకపోలేదు. అందుకని, కేంద్ర ప్రభుత్వోద్యోగుల్లో చిన్న చిన్న వేతన సవరణ కృత్రిమంగా పోరాటంలోకి దింపారని, అందుకని, అక్కడ కార్మికుల్లో, బొగ్గుగనుల్లో, అణు కరాకరణాలా మార్గాల్లో ఉన్న కార్మికులను ఇదంతా పోరాటంలోకి యీడ్చారని, ఇదీ, వాళ్ళ రోదన.

ఎప్పటిపాత రణదివేయే!

రణదివేగారి పాత ఎత్తుగడకదా యిది. అత్యవసరాలను దుడుకుతనం కార్యాచరణకు తెచ్చుకోవడం, దాన్ని ఆసరాగా అయిపోతే, అది అదాంగా అంతకంతకు ఎత్తైన మందిని పోరాటపు ముమ్మనలోకి నెట్టడం, 1949 మార్చి 9న అయనగారు ముందుకు తెచ్చిన ఎత్తుగడా యిది. 1974 నేటి అయన అనుభవ అతపాలని చూసిన ఎత్తుగడా అదే.

రైల్వే కార్మిక నాయకుల్లో అత్యధిక సంఖ్యాకులేమి, అంతకుమించిన ఐ.టి.యు.సి. నాయకులేమి రైల్వే కార్మికులందర్యతనూ, నిర్మాణ పటిమనూ కణదివే తగ్గించి చెప్పుకుంటూ, కాపాడుతున్నారు. అందుకనే, కార్మికవర్గ సమైక్యతకు అద్దంపట్టేవైన ఊరణదివేగాడు వల్ల సమసిన కొరకుకుతూ, విరాగ నిష్పృహలతో అనక తనక పోవడం ప్రదర్శన చేస్తున్నాడు.

రణదివేగారి క్రోధానికి యిదొక్కటే కారణం కాదు. ఇంత గట్టి కారణమే మరొకటి కూడా వుంది. నాయకత్వపు వివిధ శ్రేణులతోటాటు, మార్క్సిస్టు పార్టీలో విభేదాలు నానాటికీ పెచుగుతున్న సంగతి అంతకంతకు స్పష్టపడుతోంది.

విభేదాలొచ్చాక అని రాజకీయ సంస్థల్లో ప్రతిబింబించకా మానవు. పార్టీ నిర్మాణ రీత్యా సదస్సులోనం కిందులాట్లకి లాగాకా మానవుకదా. వల్లమ బెంగాల్లో కొందరు ప్రముఖ మార్క్సిస్టుపార్టీ నమ్మకాల అహమ్మకారణ, ముజఫర్ అహ్మద్ మరణానంతరం కేంద్ర కమిటీలో ఆయన స్థానంలోకి కొత్త సభ్యుని ఎన్నిక విషయంలో తుమ్ముకాలు, తన "దాసుని"విషయంలో ముజఫర్ అహ్మద్ ఏమి చెప్పాడు, ఏమి చెప్పలేదంటూ తుమ్ముకాలు - యివీ, యింకా యిలాంటివే అనేక సమస్యలు రణదివే పాలనకాలి గిబ్బుకు మాతకలు.

ఆ పార్టీ ఎంతగా కుళ్ళిపోతోందో పై విషయాలు స్పష్టంచేస్తున్నాయి. మార్క్సిస్టు కాదిన్దు సూత్రాలన్నింటికీ ఆపార్టీ తిలాంకొట్టింది. తన్ను విభేదాలను ముసాయి కట్టిడం ద్వారా పరిష్కరించుకోవాలని విఫల ప్రయత్నం చేస్తోంది. ప్రజాక్షణ తర్కాలను కూడా ముసాయి ప్రాతపనికత్తనవి తీసుకొనే దౌర్భాగ్యస్థితిలో వుంది ఆ పార్టీ.

అందుకనే ఆ పార్టీ నాయకత్వం, తన అనుచరులకు ఒక బూటిని చూపి, దాన్నిపై వెనుకటి నుండి రెచ్చగొడుతున్న దురదృష్టపు ప్రాయోజన మరోసారి రెచ్చగొట్టి, కల్పిత ప్రముఖాదానికి వ్యతిరేకంగా కొట్లాడుకుంటున్న తన ముఖాలన్నింటినీ కూడగట్టి వుంచాన్నదే ఆ పార్టీ జాతకం

అందుకనే, మార్క్సిస్టుపార్టీ నాయకత్వంలో ప్రజలంగా వున్న వర్గానికి, ఐక్య ప్రజా కార్యాచరణకంటే అంత కథనం. ప్రజలను ఐక్యంచేసేదే, విచ్ఛిన్నపుచేసే విచ్ఛిన్నం చేస్తుంది. వారి అనుచరులపై వారి పట్టును సడలించేస్తుంది. అందుకనే వారికా భయం.

అయితే, మార్క్సిస్టుపార్టీ నాయకత్వంలో, విచ్ఛిన్నానికి పెట్టబడి పేరైన వర్గపు వక్రపు ఆలోచనకన్న యథార్థ జీవితగమనం నడిచిస్తుంది. కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టుపార్టీ, ఇతర జాతీయ పార్టీలను. కాంగ్రెస్‌ను పై తరం అనుసరించే ప్రజలు కలసి మెలసి పోరాటంలో పాల్గొన్నారు. శేష మరింత పెద్ద కండల్లో కలసి పోరాడారు. ఇది జీవన్మరణ పోరాటం. తమదీ, తన మొత్తానిదీ కూడా, అందరికాలంటుంది జయపరాజయ ఉజ్జ్వల, ఉదీపయంపై సాగిపోయే, వారిని, ఈ ప్రవహంలో ఏదీ, ఎవ్వరూ ఆపుకోలేరు.

(మా ఏప్, 1974 జూన్ 28)

క్షశాశాలపేరంతో విరాళాలు వసూలుచేసే మోసగాడి పట్టివేత

యర్రగుంటపల్లి, జూన్ 28

పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లి గూడేనికి చెందిన కరణం నరసింహమూర్తి అనే యువకుడు, తాడేపల్లిగూడెం మహిళ కళాశాలకై విరాళాలకొరకు జిల్లా కలెక్టర్ సంపగా వచ్చినట్లు చెపుతూండగా అతనిని పశ్చిమపారిగూడెం యువకులు అమాంతం పట్టుకున్నారు.

